విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలి



ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ గడ్డిఅన్నారం ఏపీఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలని, క్రీడల పట్ల పిల్లలకు ఆసక్తి పెంపొందించాలన్నారు. ఆటలతో పిల్లల్లో చురుకుదనం పెరుగుతుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఓం హరికృష్ణ, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, రాధా, మహాలక్ష్మి పాల్గొన్నారు.

మురుగు పరుగు



హస్తినాపురంలో రోడ్డుపై పారుతున్న మురుగు

హస్తినాపురం: హస్తినాపురం సెంట్రల్ కాలనీలో మేజర్ పద్మపాణి ఆచార్య కమ్యూనిటీ హాల్ వద్ద రోడ్డుపై డ్రైనేజీ పొంగుతుండటంతో మురుగు ఏరులై పారుతోంది. సమస్యల పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత అధికారులతో మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథులే లేరని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించేలా కృషి చేస్తానని డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎరుకుల మల్లేశ్‌గౌడ్ పేర్కొన్నారు.

చెత్తను తరలించాలి



రఘుప్రసాద్‌తో మాట్లాడుతున్న మొద్దులచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, పరుమార్లు శానిటేషన్ సిబ్బందికి వివరించినా పట్టించుకోవడం లేదని శానిటేషన్ అదనపు కమిషనర్ రఘుప్రసాద్‌కు కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని పలు కాలనీలో ఎక్కడిక్కడే చెత్త పేరుకుపోవడంతో ఆయా ప్రాంతాలన్నీ దుర్గంధంగా మారుతున్నాయన్నారు. పేరుకపోయిన చెత్త కుప్పలను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

డీజేలకు అనుమతి లేదు


ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్



మాట్లాడున్న డీసీపీ ప్రవీణ్‌కుమార్

నాగోలు: గణేష్ వేడుకల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఎల్‌బీనగర్ డీసీపీ కార్యాలయంలో ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని డీజే నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని, మండపాల్లో భక్తి పాటలు పెట్టి ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ కోటేశ్వర్‌రావు, ఏసీపీ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ అండ్ కల్చర్ ప్రదర్శన ప్రారంభం



ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: వినాయక చవితి నేపథ్యంలో 21 పాత్రల శాస్త్రీయ ప్రాముఖ్యతపై ఓంనిట్రీస్ ఇంటిగ్రేటెడ్ లాబ్స్ ఆధ్వర్యంలో 9 రోజుల పాటు నిర్వహించే సైన్స్ అండ్ కల్చర్ ప్రదర్శనను శుక్రవారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడతూ.. వినాయక పూజలో ఉపయోగించే 21 పాత్రల పవిత్రమైన మొక్కలు, శాస్త్రీయ ఔషధాల గురించి నేటి తరానికి తెలియజేయటం సంతోషదాయకమన్నారు. ప్రతి ప్రదర్శనలు విద్యార్థులకు మాత్రమే కాకుండా తల్లిదండ్రులు సాధారణ ప్రజలకు విజ్ఞానం కలిగిస్తాయన్నారు.

భక్తా.. సీటు బెల్టే రక్ష



మూసారంబాగ్ డివిజన్ గడ్డి అన్నారానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ప్రొద్దుటూరి సంఘిరెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసి విఘ్నేశ్వరుడిని శుక్రవారం నిమజ్జనానికి తరలించారు. కారులో కూర్చోబెట్టి సీటు బెల్ట్ పెట్టి ఉస్మాన్‌సాగర్‌కు తరలి వెళ్లారు. వాహనదారులు తప్పకుండా సీటు బెల్ట్ ధరించాలని, సీటు బెల్ట్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించేందుకు స్వామికి సీటు బెల్ట్ పెట్టి నిమజ్జనానికి తరలించామన్నారు.

– మలక్‌పేట

మూసీ ఉద్ధృతం..రాకపోకలు నిషేధం



తరచూ కురుస్తున్న వర్షాలకు మూసీ వరద ఉద్ధృతి పెరుగుతుంది. నీటి మట్టం పెరగడంతో మూసారంబాగ్ బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తోంది. అంబర్‌పేట నుంచి మూసారంబాగ్ వైపు దారిలో నూతన బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయి. మూసారంబాగ్ వైపు నుంచి అంబర్‌పేట వైపు వెళ్లే దారిని మూసేసి బారికేడ్లు ఏర్పాటు చేశారు. అటుగా రాకపోకలు సాగించే వాహనాలను వాహెద్‌నగర్ బ్రిడ్జివైపు మళ్లించారు.



– మలక్‌పేట

చెత్తమయం.. తరలించరేం?

హయత్‌నగర్ డివిజన్ పరిధి సామనగర్ భాష్యం స్కూల్ నుంచి శారదానగర్ వెళ్లే రహదారి పూర్తిగా చెత్తమయంగా మారింది. దీంతో అటుగా రాకపోకలు సాగించే క్రమంలో ఘాటైన దుర్వాసన వస్తోందని బాటసారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ కురుస్తున్న వర్షాలకు ఈగలు, దోమలు వృద్ధి చెందిన రోగాల బారిన పడేస్తున్నాయని ఉన్నతాధికారులు స్పందించి పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని కోరుతున్నారు.

– వనస్థలిపురం



పిల్లలకు తెలుగు నేర్పించాలి



జగదీశ్వరిని సన్మానం చేస్తున్న దృశ్యం

నాగోలు: నేటితరం పిల్లలకు తెలుగు భాషపై అభిమానం కలిగేలా ఇంట్లో తెలుగు భాష మాట్లాడుతూ పిల్లలకు నేర్పించాలని ప్రముఖ విశ్రాంత ఉపాధ్యాయురాలు, అనువాద కర్త జగదీశ్వరి అన్నారు. కొత్తపేట డివిజన్ న్యూనాగోలు సీనియర్ సిటిజన్స్ ఫోరం, కొమరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన తెలుగు భాష దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలుగు రక్షణ కోసం కృషి చేసిన సాహితీవేత్తలు, రచయితలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఇళ్లలో తెలుగు భాష మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానకుమార్, శ్యామల, సంజీవరాణీ, కిన్నెర సుబ్బారావు, ఆశాలత, కళాశతి, లలిత, రాజారెడ్డి, మూర్తి, యశ్వంత్‌రావు, పరుశురామ్, నరసింహారావు, లలితకుమారి, సుబ్బరావు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం



బోరు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

నాగోలు: డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. బండ్లగూడలోని సహభావన టౌన్‌షిప్ బ్లాక్–బీలో ఎంపీ నిధులు, రూ.10 లక్షలతో బోరు వేయించే పనులను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ నిధులతో బోరు వేయించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్,స్పైడర్, పవన్‌రెడ్డి, అర్చన, చైతన్య, వినోద్, ప్రకాష్, రామకృష్ణ, ఉప్పల నగేష్, యాదగిరి పాల్గొన్నారు.

☛ భారీ వర్షాల కారణంగా ఆదర్శనగర్ కాలనీలో బాక్స్ డ్రెయిన్ డ్రైనేజీలు లు పొంగి రోడ్లపై మురుగు పారడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శుక్రవారం రోడ్డుపై ఉన్న డ్రైనేజీ లైన్‌ను పరిశీలించారు.

సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నర్సింహ

నాగోలు: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తపేటలో నిర్వహించిన సీపీఐ సరూర్‌నగర్ మండల సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడారు. సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ శనివారం ఉదయం ఉదయం 11 గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి డి రాజా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ షైమీద, ప్రవీణ్ కుమార్ గౌడ్, గోపాల్, కమలమ్మ , కృష్ణ. ఎండీ మహబూబ్. రమావత్ సక్రు నాయక్ పాల్గొన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు

టమాటా రూ.31, వంకాయ రూ.40, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.45, దొండ రూ.40, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.16, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.35, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.21, మునగ రూ.40, కందగడ్డ రూ.40, బీట్‌రూట్ రూ.21, కీర రూ.18, బీన్స్ రూ.85, క్యాప్సికమ్ రూ.45.

ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

నేడు డయల్ యువర్ డీఎం

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్–2 ఆర్టీసీ డిపో నుంచి నడిచే సర్వీసులకు సంబంధిచి ప్రయాణికల నుంచి సలహాలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ కృష్ణమూర్తి తెలిపారు. ఉద్గిర్, బీచ్‌కుండ్, జూకల్, కొల్హాపూర్, విజయవాడ, బైలడిల్లా, జగదల్‌పూర్, బెంగళూరు, తొర్రూర్ వెళ్లే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రయాణికులు నేరుగా డీఎంతో మాట్లాడవచ్చన్నారు. సమస్యలు, ఫిర్యాదుల కోసం 9959226249 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

బండ్లగూడ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాగోలు: బండ్లగూడ చెరువులో పడి గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..బండ్లగూడ చెరువులో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి వివరాలపై ఆరా తీయగా ఎలాంటి వివరాలు లభించలేదు. మృతుడి కూడిచేతిపై బెంగాలీ భాషలో అమిత అని రాసి ఉందని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించామన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరం చేస్తున్న శీలంగోపి

నాగోలు: రక్తదానం ప్రాణదానంతో సమానమని కొత్తపేట డివిజన్ శ్రీ శివగంగ కాలనీవాసి, సామాజిక సేవకు శీలంగోపి అన్నారు. శుక్రవారం శ్రీ శివగంగ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ఆదుకున్న వారు ప్రాణ బంధువులు అవుతారన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది రక్తం అందక చనిపోతున్నారని ప్రతి ఒక్కరు బాధ్యతగా రక్తదానం చేయాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చంపాపేట్‌లోని కరుణశ్రీ సేవ సమైక్య ఆశ్రమంలో పాతబస్తీలోని అన్నదాత ఫౌండేషన్‌లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, అజయ్, ఎల్‌వీ సంజయ్‌కుమార్, పవన్, ప్రవీణ్‌కుమార్, కార్తీక్ రెడ్డి, ప్రతాప్‌గణేష్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాలకు బలవంతంగా లారీలను లాక్కోవద్దు



సీఐకి వినతిపత్రం ఇస్తున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ నేతలు

మన్సూరాబాద్: గణేష్ నిమజ్జనాలకు మా లారీలకు బలవంతంగా లాక్కోవద్దని కొత్తపేట బిల్డింగ్ మెటీరియల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నేతలు రవాణశాఖ కమిషనర్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ, నాగోలు ఆర్టీఏ, ఎల్‌బీనగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నర్రి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కుండె సత్తయ్య మాట్లాడుతూ.. ప్రతి లారీ తమ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటాయని లారీలను దారిలో ఆపి గణేష్ నిమజ్జనాలకు బలవంతంగా పంపడం సమంజసం కాదన్నారు. డ్రైవర్ చెప్పిన వినకుండా లారీ డాక్యుమెంట్లు లాక్కొని నిమజ్జనానికి తరలిస్తున్నారన్నారు. జనసాంద్రత గల ప్రాంతాల్లో 12,14, 16 టైర్ల భారీ వాహనాలను నడపడం ప్రమాదకరమని అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో అంజయ్య, లింగం, మందుల సత్తయ్య, ఐతగోని యాదయ్య, మల్లేష్, నర్సింహా, మాలిగ లింగయ్య ఉన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

హయత్‌నగర్: గ్రామీణ స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. నేషనల్ స్పోర్ట్స్‌డేను పురస్కరించుకుని మేరా యువభారత్ ఆధ్వర్యంలో శుక్రవారం హయత్‌నగర్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్టు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యువతను ఆటల వైపు మళ్లిస్తే చెడు అలవాట్లకు దూరం అవుతారన్నారు. గత ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారుల పట్ల నిర్లక్ష్యం వహించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐజయ్య, ఎంపీడీఓ శ్రీవాణి, అడ్వెంచర్ క్లబ్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు పాల్గొన్నారు.

మెరుగైన సేవలకు ప్రాధాన్యం



డిపోను సందర్శించిన సుధా పరిమళ

నాగోలు: ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు కల్పించేందుకు కృషి చేస్తామని హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ సూచించారు. శుక్రవారం బండ్లగూడలోని డిపోను ఆమె సందర్శించి బస్సు సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుధా పరిమళ మాట్లాడుతూ.. బస్టాప్‌లో ఉన్న ఆక్రమణలు తొలగించాలని సూచించారు.



శివగంగ కాలనీలో గణపతి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్



ఫణిగిరి కాలనీలో వెంకటసాయినగర్‌లో వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



దిల్‌సుఖ్‌నగర్ న్యూనోబుల్ డ్రిగ్రీ కాలేజీలో..



సైదాబాద్‌లో పూజలు నిర్వహించిన శ్రీవిఘ్నేశ్వర యూత్ అసోషియేషన్ ప్రతినిధులు

జైజై గణేశా..

గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. భక్తులు గణనాథుడికి ఇష్టమైన ఉండ్రాళ్లు, పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



గణనాథుడి పూజలో కుటుంబం



వాసవి కాలనీలో పూజలో పాల్గొన్న శ్రీనివాస్ బంగారయ్య వర్మ, గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా



వైదేహినగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు నిర్వహించిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి



గాయత్రిహిల్స్ పసుమాములలో..